క్లుప్తంగా

నియామకం



మహదేవపూర్: మండలంలోని రాపల్లికోట బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులను మండల అధ్యక్షుడు లింగాంపల్లి శ్రీనివాసరావు గురువారం నియమించారు. అధ్యక్షుడిగా పంచిక వెంకటస్వామి, మహిళా అధ్యక్షురాలిగా తోట మల్లక్కను నియమించినట్లు తెలిపారు. ఈ మేరకు నియామక పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, మనోహర్, రాకేష్, జక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

రేగొండ (కొత్తపల్లిగోరి): మండల కేంద్రానికి చెందిన నూనెటి రాజయ్య, ఐర్నేని రాజేశ్వర్ రావు, వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి చెందిన కొమురయ్య, సారమ్మ, ఐలయ్య ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గండ్ర గౌతమ్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మటిక సంతోష్, హమీద్, ముత్యం, విష్ణు, తిరుపతి, శ్రీనివాస్, సుమన్, సుదర్శన్, భిక్షపతి, నవీన్, దేవేందర్, వినయ్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న మహిళ మృతి

మహాముత్తారం: పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నల్లగుంటమీనాజీపేటకు చెందిన ఒంటెల ఆనందమ్మ (60) అనే మహిళ మూడు రోజుల క్రితం కుటుంబ సమస్యలతో మనస్థాపానికి గురై పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించగా చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి కుమారుడు రవీందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు.

ఫ్రీజర్ వితరణ



గోవిందరావుపేట: గోవిందరావుపేట మండల కేంద్రానికి చెందిన ఎలమకొండ మోహన్‌రెడ్డి జ్ఞాపకార్థం అతడి కుమారులు గ్రామ పంచాయతీకి బాడి ఫ్రీజర్‌ను బహూకరించారు. ఈ మేరకు గురువారం సర్పంచ్ రాముకు మోహన్‌రెడ్డి కుమారులు కృష్ణారెడ్డి, రవి రూ.90 వేల విలువగల శవ పేటికను అందజేశారు. గోవిందరావుపేటతో పాటు చుట్టుపక్కల గ్రామాలలో మృతుల కుటుంబాలకు వినియోగంగా ఉంచాలని అన్నారు. కార్యదర్శి శరత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనులు



వాజేడు: మండల కేంద్రంలో గురువారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలతో పాటు గ్రామంలోని వీధులకు రెండు వైపుల బ్లీచింగ్ చల్లారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎదిర వైద్యాధికారి భవ్యశ్రీ అన్నారు. గురువారం మండల పరిధిలోని మహితాపురం, కర్రవానిగుంపు, దానవాయిపేట, శివాపురం గ్రామాల్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. దోమ తెరల వినియోగంపై వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

వాహనాల తనిఖీ

వాజేడు: మండల పరిధిలో ఆరుగుంటపల్లి గ్రామం వద్ద భద్రాచలం, వాజేడు రహదారిపై ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు గురువారం వాహన తనిఖీలను నిర్వహించారు. రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులోని బ్యాగులను సోదాలు చేశారు.

సంప్రదాయాలను కాపాడుకోవాలి



మల్హర్: గోధుమ బుట్ట ఎత్తుకుంటున్న పుట్టమధు



మహాముత్తారం: మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మల్హర్: ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పెద్దపల్లి జెడ్పీచైర్మన్ పుట్టమధు అన్నారు. గిరిజనుల సంస్కృతిక పండుగ తీజ్ ఉత్సవాలను మల్హర్ మండలంలో దుబ్బపేటలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో పుట్ట మధు పాల్గొని మహిళలతో కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా గోధుమ బుట్టలు నెత్తిన పెట్టుకొని గిరిజనుల నృత్యం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రకృతిని ఆరాదిస్తూ జరుపుకునే తీజ్ ఉత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకుడు జక్కు రాకేష్ సర్పంచ్ ప్రమీల రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భోగ్‌భండారో..

మహాముత్తారం: లంబాడీల ఆరాధ్య దైవమైన భోగ్ భండారో జాతరను లంబాడీలు ప్రతీ సంవత్సరం దసరా ముందు వచ్చే గురువారం జరుపుకుంటారు. అందులో భాగంగా మండలంలోని బోర్లగూడెం గ్రామంలోగల దేవునితండాలోని బాలాజీ ఆలయం వద్ద లంబాడీలు భోగ్‌భండారో జాతరను ఘనంగా నిర్వహించారు. మండలంలోని బోర్లగూడెం, పెగడపల్లి, స్థబంపల్లి(పీకే), ప్రేమ్‌నగర్, చింతలపల్లి తదితర గ్రామాల నుంచి లంబాడీలు అధిక సంఖ్యలో వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. మహిళలు, పురుషులు తమ సాంప్రదాయ దుస్తులతో దాండియా ఆడిపాడారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

టేకుమట్ల: తన జెండా, ఎజెండా ఒక్కటేనని నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎంచుకుని పని చేస్తానని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని సోమనపల్లిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతం నుంచి తన కుటుంబ సభ్యులు సైతం బీజేపీలోనే ఉన్నారని, ఏనాడూ పార్టీ జెండాను వదలేదన్నారు. అలాగే మొదటి నుంచి కాషాయం జెండానే మోస్తూ, అభివృద్ధి ఎజెండాగా ఎన్నుకున్నానని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటే అభివృద్ధి సాధ్యమని అన్నారు. గత ఎన్నికల్లో నియోజకవర్గంలో ఎవరు ఏ జెండా మోశారో, ఇప్పుడు ఏ జెండా మోస్తున్నారో ప్రజలు గమనించాలన్నారు. జెండాలు మార్చే వారితో అభివృద్ధి శూన్యమని అన్నారు. బీజేపీ అభ్యర్థినైన తనను ఓట్లతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉన్నారు.



మాట్లాడుతున్న చందుపట్ల కీర్తిరెడ్డి

అమ్మవారికి ప్రత్యేక పూజలు



దుర్గామాత వద్ద హోమం నిర్వహిస్తున్న భక్తులు

మహదేవపూర్: మండల కేంద్రంలోని శివాజీచౌక్ వద్ద దుర్గ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం దుర్గమాత స్కందమాత అవాతరంలో భక్తులకు దర్శనమిచ్చరు. ఈ సందర్భంగా భక్తులు హోమం నిర్వహించి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వాడిజ రామకృష్ణ, కారేంగుల శ్రీధర్‌రావు, పురోహితుడు శివ శర్మ, భక్తులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనానికి తరలిన దివ్యాంగులు



ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న దివ్యాంగులు

భూపాలపల్లి రూరల్: హైదరాబాదులోని తెలంగాణ భవన్‌లో రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ కేతిరెడ్డి వాసుదేవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆత్మీయ సమ్మేళనానికి భారత జాగృతి దివ్యాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యడ కుమారస్వామి గౌడ్ ఆధ్వర్యంలో గురువారం జిల్లాలోని 50 మంది దివ్యాంగులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా కొయ్యడ కుమారస్వామి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగులను గుర్తించి ఆదుకుందని వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని దివ్యాంగులమంతా ఏకమై బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని దివ్యాంగులు జిట్టబోయిన ప్రశాంత్, ముదురుకోళ్ల నర్సయ్య సతీష్ ,యం. ప్రభాకర్, శంకర్, పి.చంద్రప్రకాశ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నగదు సీజ్



నగదు సీజ్ చేస్తున్న పోలీసులు

మొగుళ్లపల్లి: మండల కేంద్రంలోని పెద్దవాగు సమీపంలో పోలీసులు ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద గురువారం ఆధారాలు చూపని నగదు లభ్యమైంది. సీఐ వేణుచందర్, ఎస్సై జాడి శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మెట్టుపల్లి గ్రామానికి చెందిన మహిళ సంఘం సభ్యులు జన్నే శోభ రూ.4,00,000లు, గూడెపు లక్ష్మి రూ.4,00,000లు, దర్శనాలు రాజేశ్వరి 4,12,000లు బ్యాంకు నుంచి అప్పుగా మొత్తం రూ.12,12,000లను విడిపించుకోని ఓ వాహనంలో వెళ్తున్నారు. చెక్‌పోస్టు వద్ద పోలీసులు తనిఖీ చేయగా నగదు లభ్యమైంది. సంబంధిత మహిళల వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో నగదును స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు సీఐ పేర్కొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మొగుళ్లపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో పీఏసీఎస్ మాజీ చైర్మన్ నరహరి బక్కిరెడ్డి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కేతిపెల్లి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంద స్వామి, బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పంచమనేని రవీంద్రావు, పిన్నింటి సాంబశివరెడ్డి, మాజీ సర్పంచ్ అల్లకొండ కొమురయ్య, రవి, తదితరులు ఉన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

గుడుంబా స్వాధీనం

టేకుమట్ల: మండల కేంద్రానికి చెందిన మేరుగు సమ్మయ్య అనే వ్యక్తి వద్ద గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. మేరుగు సమ్మయ్య అతడి చికెన్ సెంటర్‌లో అక్రమంగా గుడంబాను అమ్ముతున్నాడనే సమాచారం మేరకు తనిఖీ చేపట్టగా ఐదు లీటర్ల గుడుంబా లభించినట్లు తెలిపారు. ఈ మేరకు గుడుంబాను స్వాధీనం చేసుకుని అతడిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్, మహేందర్ ఉన్నారు.



గుడుంబాను స్వాధీనం చేసుకుంటున్న పోలీసులు

మహదేవపూర్: మండలంలోని అంబట్‌పల్లి గ్రామంలో గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు తనిఖీ చేయగా రెండు ఇళ్లలో గుడుంబా లభించినట్లు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. అంబట్‌పల్లికి చెందిన వెంకటరాజం ఇంటి వద్ద 8 లీటర్లు, మినుగు కేశవ్ ఇంటి నుండి 10 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకోని వారిపై కేసునమోదు చేసినట్లు తెలిపారు.

అధికారంలోకి రావడం ఖాయం

గోవిందరావుపేట: అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ సంధ్య అన్నారు. గురువారం గోవిందరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ గడప గడపకు కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళ సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. ధరణి పోర్టల్ రద్దు చేసి రైతులకు హక్కు పత్రాలను అందించడంతో పాటు పోడు రైతులకు , అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు అందించి ఇందిరమ్మ రైతు భరోసా పథకం అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పోలెబోయిన సృజన, మండల అధ్యక్షురాలు నాగమణి, సూదిరెడ్డి జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న సంధ్య

క్రీడా స్ఫూర్తిని చాటాలి

ములుగు: క్రీడకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రియాజ్ మీర్జా అన్నారు. జిల్లా కేంద్రంలో క్రికెట్ క్రీడా పోటీలను గురువారం ఆయన ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ ఆధ్వర్యంలో పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి తరుపున పట్టణంలోని పలు కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గొర్రె సమ్మయ్య, కాకి పురుషోత్తం, బైకాని సాగర్, శ్రీను, నాజర్ ఖాన్, లక్ష్మీ, రాధా, శ్రీను, నాజర్‌ఖాన్, కోగిల మహేష్, యూనిస్, గరిగె రఘు, నగేష్, లింగమూర్తి, పోగుల మహేందర్, రమేష్, అరుణ్, నవీన్, కొత్తకొండ రవి, మాదం సాగర్, రమేష్, దేవర రాజు, సంతోష్, కోళ్ల వెంకన్న పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న రియాజ్ మీర్జా

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

చిట్యాల: మండల కేంద్రానికి చెందిన ముసాపూరి రమేష్ ఇటీవల విద్యుత్‌షాక్‌కు గురై చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మృతుడితో కలిసి 2002–03 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు రూ.36,500ల సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు కట్కూరి నరేందర్, మేడిపల్లి శ్రీనివాస్, ఎం, రమేష్, సంకేళ్ల యుగేందర్, రాజేందర్, తూముల ప్రసాద్, మాడిశెట్టి తిరుపతి, పులి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న మిత్రులు

ఎన్నికల నిబంధనలు పాటించాలి

చిట్యాల: ప్రతి వాహనాదారుడు ఎన్నికల నిబంధనలు పాటించాలని సీఐ.వేణు చందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఎన్నికల సందర్భంగా ప్రతి వాహనాన్ని పరిశీలించి అనుమానితుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎవరైనా నగదు, మద్యం అక్రమంగా రవాణా చేస్తే సీజ్ చేస్తామని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట సెకండ్ ఎస్సై ఎండీ శాఖాన్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాలలో సీఐ వేణు చందర్ సిబ్బందితో కలిసి గురువారం వాహనాలను తనిఖీ చేశారు. ఆయన వెంట ఎస్సై సుధాకర్, సిబ్బంది సుమన్ తదితరులు ఉన్నారు.



టేకుమట్ల: వాహనాన్ని తనిఖీ చేస్తున్న సీఐ వేణు చందర్

కాటారానికి తరలిన నాయకులు

కాళేశ్వరం: ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ, రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబులతో పాటు ఇతర నాయకులు కాటారానికి వస్తున్న నేపథ్యంలో పార్టీ నాయకులు తరలివెళ్లారు. మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం, మద్దులపల్లి, పలుగుల, అన్నారం, మెట్‌పల్లి గ్రామాల నుంచి వాహనాల్లో పెద్ద ఎత్తున వెళ్లారు. వెళ్లిన వారిలో మాజీ ఎంపీపీ బందెల సత్తమ్మ, దేవస్థానం మాజీ ధర్మకర్త మెంగాని అశోక్, నాయకులు కామిడి శ్రీనివాసరెడ్డి, జానీ, సత్యనారాయణ, శకీల్, తాజ్, సీతయ్య, సారయ్య, సదువలి, రాజయ్య, లక్ష్మణ్, రెయాన్‌తో పాటు తదితరులు ఉన్నారు.



తరలివెళ్తున్న కాంగ్రెస్‌పార్టీ నాయకులు

ఘనంగా బతుకమ్మ సంబురాలు



బతుకమ్మ వేడుకల్లో మేదరి సంఘం మహిళలు

భూపాలపల్లి రూరల్: జిల్లా కేంద్రంలో మేదరి కులస్తుల ఆధ్వర్యంలో గురువారం బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. జిల్లా మేదరి సంఘం మహిళా అధ్యక్షురాలు పద్మ ఆధ్వర్యంలో మహిళలు సంతోష్ మాత దేవాలయం వద్ద బతుకమ్మ ఆటలు ఆడి పాడారు. ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ.. తాము జీవనోపాధిలో భాగంగా గంపలు, చాటలు, శిబ్బిలు అల్లుకోవడం జరుగుతుందన్నారు. సమాజంలో వాటి పాత్ర ఎంతో విశిష్టమైనదని శిబ్బిలో ప్రజలు బతుకమ్మను పేర్చి సంబరాలు చేసుకుంటారని తెలిపారు. వాటి ప్రాముఖ్యత తెలుపుచూ మేదరి కులలమంతా శిబ్బిలో బతుకమ్మలు పేర్చి సంబురాలు చేసుకున్నట్లు తెలిపారు. మేదరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాల వెంకటమ్మ, మండల అధ్యక్షురాలు జయ, మండల ప్రధాన కార్యదర్శి అరుణ, మహిళలు పాల్గొన్నారు.

కృత్రిమ గర్భధారణతో మేలుజాతి దూడలు

టేకుమట్ల: కృత్రిమ గర్భధారణతో మేలుజాతి దూడలు వృద్ధి చెందుతాయని వెటర్నరీ డాక్టర్ వివేక్ అన్నారు. గురువారం మండలంలోని మందలోరిపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు కృత్రిమ గర్భాదారణ చేసి, దూడలకు నట్టల నివారణ మందులను తాగించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కృత్రిమ గర్భదారణతో మేలుజాతి దూడలు వృద్ధి చెందడంతో పాటు, దూడల మరణాలను నివారించవచ్చని అన్నారు. పశువులకు గర్భాకోశ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో కృత్రిమ గర్భధారణను గోపాలమిత్రలు అందిస్తారని, కావున గోపాల మిత్రల సేవలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్ర సూపర్‌వైజర్ ప్రకాశ్‌రెడ్డి, గోపాలమిత్రలు మేకల కుమారస్వామి, ఆరె రాజేందర్, పాడిరైతులు ఉన్నారు.



కృత్రిమ గర్భధారణ చేస్తున్న వెటర్నరీ సిబ్బంది

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

వెంకటాపురం(కె): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వీరభద్రవరం గ్రామంలో కుడుముల సమ్మక్క అధ్యక్షతన మధ్యాహ్న భోజన కార్మికుల మండల మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించే అంశాన్ని అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోలో చేర్చాలని అన్నారు. కార్మికుల పోరాటాలకు సీపీఐ పార్టీ అన్ని వేళలా మద్దతుగా ఉంటుందని అన్నారు. వంట కార్మికులకు కనీస వేతనం రోజుకు రూ.500 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కట్ల రాజు, సరోజిని, రాంబాబు, భద్రమ్మ, అమ్మాజి, రాదమ్మ, పెంటమ్మ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

అక్రమ రవాణా నిర్మూలనపై శిక్షణ

ఎస్ఎస్‌తాడ్వాయి: మనుషుల అక్రమ రవాణా నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ప్రజ్వల సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్, మహిళా శిశు సంక్షేమశాఖ, తాడ్వాయి ప్రాజెక్ట్ జిల్లా ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో మనుషుల అక్రమ రవాణా నిర్మూలనపై అంగన్‌వాడీ టీచర్లకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రావ్య ఇన్‌చార్జ్ డీడబ్ల్యూఓ ప్రేమలత, సీడీపీఓ మల్లీశ్వరి, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.